
# విశాలి హృదయం



# ఉచితము!

## అమూల్ బేబీ పుస్తకము



అమూల్ బేబీ పుస్తకము ఇప్పుడు ఉచితంగా తల్లులకు ఇవ్వబడుతుంది. గర్భధారణ, ప్రసవానికి పూర్వం జాగ్రత్త. ప్రసవము, తల్లి పాలు, ఇతర ఆహారములు. మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట. పిల్లవాని దినచర్య. పిల్లవాని అభివృద్ధి. జబ్బులను అరికట్టుట, ప్రథమ చికిత్స. పసితనమందలి సాధారణ రోగములు మరియు జబ్బుతో నున్న పిల్లవాని యొక్క సంరక్షణను గురించి వాస్తవికమైన అధ్యాయములు గల ఈ 48 పేజీల పుస్తకము సులభశైలిలో అగ్రగణ్యుడైన ఒక స్పెషలిస్టుచే వ్రాయబడినది.

ఈ క్రింది కూపన్‌ను నింపి
పోస్ట్ బ్యాగ్ 10124,
బొంబాయి-1కు,
ఖర్చుల నిమిత్తం
50 పైసల స్టాంపులతో పంపండి.

పోస్టు బ్యాగ్ 10124కు, బొంబాయి.1
తెలుగులో వ్రాయబడిన అమూల్ బేబీ పుస్తకము యొక్క ప్రతిని ఉచితంగా నాకు పంపండి

స్పష్టమైన పెద్ద అక్షరములలో పేరు మరియు ఎడ్రెస్

TL 102

ASP/ABP/33 TEL


సేది. మొగల్‌ముందరి పిడుస్తున్నట్టు గుర్తుగా వెక్కిళ్ళు వినవడుతూ ఉండేవి.

తల్లి ఆమెను తిట్టే కఠోరమయిన తిట్లు వింటూన్న విశాలకు గుల్‌రుఖ్‌మీద సానుభూతి రెట్టింపయింది. తల్లి పెత్తనాలకు వెళ్ళిపోగానే విశాల దగ్గరికి వచ్చి గుండెలు పగిలేటట్లు ఏడ్చే దామె. అంతలోనే ఫకాలున నవ్వేది. విచిత్రంగా చూస్తూండేది విశాల.

"నీ తల్లిదగ్గిర ఇన్ని పాట్లు పడేబదులు నీ భర్త దగ్గిరికి వెళ్ళిపోకూడదూ?" విశాల ధైర్యంచేసి సాహసం చేశాడు.

విషాదంగా నవ్వి కణతలమీద కొట్టుకుంది గుల్‌రుఖ్. "అమ్మా, లోకులందరికీ నామీద ఎలాటి అభిప్రాయ ముందో నాకు తెలుసు. నేను పడే ఈ దుఃఖాన్నంతా కంటితో మీరు చూస్తున్నారు కాబట్టి మీకు తెలుస్తుంది. కాని అందరికీ ఎలా తెలుస్తుంది? ఇప్పటికి ఆరు పెళ్ళిళ్ళు చేసింది మా అమ్మ. ఒక్కరి దగ్గరకూడా సుఖం లేక పోయింది సరికదా, నరకం అనుభవించాను. నా మొట్ట మొదటి భర్తవద్ద ఏమి సుఖం పొందానో అంతే మిగి లింది నాకు."

"ఏమయ్యా డతను?" విశాల కుతూహలంగా ప్రశ్నించింది.

గుల్‌రుఖ్ కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి.

"ఆయన అరబ్బీదేశంనుండి వచ్చాడు. ఏదో వ్యాపారం ఉందట సొంతానికి. కొన్నాళ్ళు హాయిగా కాపరం చేశాము. నన్నొక రాణిలాగ చూశా డాయన. మా ఇంట్లో ఉన్నన్నాళ్ళూ అతని దగ్గరున్న డబ్బంతా తీసి ఖర్చు పెట్టింది మా అమ్మ. ఆఖరికి అతని చేతిలో దమ్మిడీ కూడా మిగల్లేదు. వాళ్ళ దేశానికి పోయివస్తానని బయలు దేరాడు. కానీ టికెట్‌లేనందుకు మధ్యదారిలోనే పోలీసులు అతణ్ణి పట్టుకుని జైల్లో పెట్టారట. విడిపించమని మా అమ్మ నెన్నివిధాల బతిమాలినా కనికరం చూపింది కాదు." చెప్పడం ఆపి కుళ్ళికుళ్ళి ఏడిచిందామె. "ఏమయిపోయాడో,ఎక్కడున్నాడో ఇప్పటికీ తెలియదు. నా ప్రాణమున్నంతవరకూ ఆ మనిషిని నేను మరిచిపోలే నమ్మగారూ! ఆయన గుర్తుకువస్తే ఎందులోనన్నా పడి చచ్చిపోవాలనిపిస్తుంది."

"తరవాతేమయింది?"

గుల్‌రుఖ్ దుఃఖమంతా మాయమయింది. దాని స్థానంలో క్రోధం అలుముకుంది. చేతిని విదిలిస్తూ, "ఆ చే...సింది, రోగిష్ఠివాళ్ళకీ, ముసలివాళ్ళకీ ఇచ్చి పెళ్ళి చేసింది. వాళ్ళ చాకిరీలు చేసిచేసి ఇలా అయి పోయాను. వాళ్ళ రోగిష్ఠి భార్యలకు సేవలు చెయ్య డానికి నాకు నిఖా కట్టడం, అవసరం తీరిపోయాక నగ లన్నీ తీసుకుని, నానాతిట్లు తిట్టి విడిచిపెట్టడం! ప్రాణం విసిగిపోయింది. ఇప్పుడున్న ఆయన్ని చూశారు కదూ! నక్కమొహం వాడూను. నలుగురు పెళ్ళాలు వాడికి. ఒక్కళ్ళూ నా కాలిగోటికి రారు. నా కాళ్ళు పట్టుకుని పెళ్ళిచేసుకున్నాడు. పెళ్ళయ్యాక అలుసయి పోయాను. వాడికీ, వాడి పెళ్ళాలకీ చాకిరీ చేస్తూ, ఇంత కూడయినా లేకుండా అక్కడెవరు బతుకుతారూ? మా అమ్మ తిట్టినా, ఇంట్లో ఉన్నంతసేపే. అది బయటికి పోయాక నేను హాయిగా ఇంత వండుకుని తిని, మీలాంటివాళ్ళతో కబుర్లు చెప్పుకుంటూ కూర్చుం టాను. మీరు వక్కనున్నారు, చాలు నాకు. నా

కష్టమంతా మీ బాబు నెత్తుకోగానే మరిచిపోతా నమ్మగారూ!" అంటూ శ్రీనుని ఎత్తుకుని ముద్దులాడింది.

"అయ్యో, పాపం!" అనుకుంది విశాల. పుట్టెడు దుఃఖాన్ని తలపై మోస్తూకూడా పెదవులపై నవ్వును చెరగనీయకుండా తిరిగే గుల్‌రుఖ్ అంటే విశాలకో విధమయిన ఇష్టంకూడా ఏర్పడింది.

ఆ వేళ రాత్రి భోజనాల దగ్గిర మధుతో, "చూడండి. ఎంతయినా తొలి వలపు తొలి వలపే! ఆ మొదటి భర్తను తలుచుకుని కుళ్లిపోతూంది. పాపం, లోకమంతా ఏదో అనుకుంటూంది" అంది విశాల.

"అబ్బో, చాలా సానుభూతి ఏర్పడిందే. నీది సహజంగా మెత్తటి మనసులే. విశాలహృదయంతో ప్రతీ విషయాన్నీ చూస్తావన్నమాట" అన్నాడు మధు.

విశాల సిగ్గుపడింది. "సానుభూతి కేమిలెండి. తన మాటలు వింటే ఎవరికయినా అలా అనిపించక మానదు. మనసు మంచిదే, పాపం. అసలు తనని మీ రెప్పుడయినా చూశారా? ఎంత అందంగా ఉంటుందని!" అన్నది.

"చూడలేదు" అన్నాడు మధు ముక్తసరిగా. పక్కనే ఉంటున్న ఒక అపురూప లావణ్యవతిని తన భర్త ఇంతవరకూ కన్నెత్తి చూడలేదనే భావన విశాల కెంతో సంతృప్తినిచ్చింది.

## 3

గుల్‌రుఖ్‌కు సినిమాలన్నా, సినిమా పాటలన్నా, ఫాషన్లన్నా ఎంతో ఆసక్తి. సినిమా బొమ్మల పుస్తకాలను చూసి అదేమిటి, ఇదేమిటని విశాలను వేధిస్తూ ఉంటుంది.

ఏనాడో చూసిన సినిమాలను గుర్తుకు తెచ్చుకుంటూ, విశాలతో చెబుతూ పగలబడి నవ్వుతూ ఉండేది. గుల్‌రుఖ్ మాటల్నిబట్టి విశాల ఇంకో కొత్త విషయాన్ని పసిగట్టగలిగింది. సూటూ బూటూ వేసుకుని సినిమా హీరోలా ఉండేవాళ్లను చూస్తే గుల్‌రుఖ్‌కు ఎంతో మోజు.

"మొదటే అటువంటివాణ్ణి పెళ్లిచేసుకునిఉంటే ఆమె కంత చెడ్డపేరు రాకుండా ఉండేదేమో!" అంది ఒకనాడు భర్తతో.

"నువ్వలా అనుకుంటున్నావు కాబోలు! ఆధునిక యువకు లెవరూ తన కింతవరకూ తటస్థించలేదని అనుకోడమెందుకూ? ఒకసారి దారే పోయేవాళ్లనీ, ఎదురింటి స్టూడెంట్స్‌నీ చూస్తే తెలుస్తుంది" అన్నాడు మధు.

విశాల నివ్వెరపోయింది. గుల్‌రుఖ్ విషయమై తన భర్త ఈమాత్రమయినా పరిశీలించారని అనుకునే సరికే ఆమె గుండెల్లో కలకలం బయలుదేరింది. ఒక్క క్షణం మనసులోకి ఒక అనుమానపు తెర అడ్డం వచ్చింది స్వచ్ఛతనంతటినీ కప్పేస్తూ.

ఆరోజునుండీ గుల్‌రుఖ్‌తో మునపటిలాగా స్వేచ్ఛగా మాట్లాడలేకపోతూంది. మధు స్నానం వగైరాలకు పెరట్లోకి వెళ్ళేటప్పుడు, ఏ తడిక సందుల్లోంచో గుల్‌రుఖ్ కళ్లు అతణ్ణి వెంటాడుతున్నాయేమోనని విశాలకు ఒక కొత్త శంక బయలుదేరింది.

భర్తతో మొగల్ సుందరి ఏదో మాట్లాడుతున్నట్లు, తాను జుట్టు విరబోసుకుని ఏడుస్తున్నట్లు ఆమెకు రాత్రింబగళ్లు కలలు వచ్చాయి. ఆ కలలు ఆమె ముఖంలో నల్లటి నీడల్ని సృష్టించిన మాట అబద్ధం కాదు.

"ఏమిటలా ఉంటున్నావు, దిగులుగా?" అని మధు ఒకసారి అడిగాడు.

"ఏం లేదు. ఒంట్లో నలతగా ఉంటూంది" అనేసి తప్పించుకుంది.

కానీ ఇల్లాలి దిగులుకు కారణమేమిటో మధు పసికట్టకపోలేదు. ఎందుకంటే విశాల చాలా రోజులయి మధు దగ్గిర గుల్‌రుఖ్ సంగతులు చెప్పడమూ సానుభూతి చూపడమూ మానేసింది. ఏమడిగితే ఏం అవాంతరం వస్తుందోనని ఊరుకున్నాడు మధు.

కానీ, విశాల మనసులోని దిగులు చివరంటా దాగిపోలేదు. ఒక సుప్రభాతాన కథ పరాకాష్ఠకు చేరుకుంది.

ఆవేళ ఉదయం ఎనిమిది గంట అవుతూంది. వంట ఇంటి పాచిపని కాస్త చూసుకుని, తలంటు పోసుకోడానికి బాత్‌రూమ్‌లో దూరి తలుపు వేసుకుంది విశాల.

ఆమె వేణీభరాన్ని చుట్టగాచుట్టి బాత్‌రూమ్‌నుండి బయటపడేసరికి ఒక అరగంట గడిచింది. తలుపు తీసే సరికల్లా ఆమె కంటపడిన దృశ్యం ఇదీ!

నూతిపళ్లెంమీద నిల్చుని బ్రష్‌తో పళ్లు తోముకుంటున్నాడు మధు. అతని దృక్కులు పక్క ఇంటి తడికమీద ఉన్నాయి. విశాలకూడా తన చూపుల నటు పోనిచ్చింది. ఆ చూపులు నిల్చినచోట, గుల్‌రుఖ్ శ్రీనూను పైకెగరేసి పట్టుకుంటూ కిలకిలా నవ్వుల వానల్ని కురిపిస్తూంది.

ఆ దృశ్యాన్ని చూసిన విశాల మనసు భగ్గున మండిపోయింది. క్రోధాగ్నిజ్వాలలు ఆకాశాని కెగశాయి. విశాల మళ్లీ భర్త నిలుచున్నచోట చూసేసరికి మధు అక్కడ లేడు. విశాలను గమనించి శరవేగంతో లోపలికి వెళ్లిపోయా డెప్పుడో.

విశాల పైకి ఒక్క మాటకూడా అనలేదు. పూజా వగైరాలు ముగించుకుంది. దేవుని పటానికి నమస్కరిస్తున్నప్పుడు ఆమె కళ్లంట బొటబొటా కన్నీటి బొట్లు రాలాయి. మళ్లీ కాస్సేపట్లోనే గుండె దిటవు పరుచుకుంది.

విశాల మనసులో బద్దలవుతూన్న అగ్నిపర్వతాల లావాకు పొగలూ సెగలో ముఖంలో బాగా వ్యక్తమవుతూండటాన్ని మధు చూడనే చూశాడు. ఆమె కళ్లలో లావా గడ్డకట్టి ఉందనీ, తాను పలకరిస్తే అది కన్నీరై ప్రవహిస్తుందనీకూడా అతనికి తెలుసు. తానేమీ దురుద్దేశంతో లేడని ఎలా తెలుస్తుంది విశాలకు? ఏదయినా ఒక అభిప్రాయాన్ని మనసులో ఏర్పరుచుకుందంటే ప్రాణంపోయినా దాన్ని మార్చుకోదు తన ముద్దులభార్య.


తన దృష్టికి ఆనగానే యాదాలాపంగా చూశాడు ఆమెను. తన కర్మ కాకపోతే ఆ ముస్లిమ్ మెర్లిన్ మన్రో అప్పుడే పెరట్లోకి తగలడి పోజులు కొట్టాలా? అయినా అందాన్ని చూసినంతమాత్రాన తప్పేముందీ?

తన భర్తవంక ఇంకొక స్త్రీ కన్నెత్తి చూసిందంటే ఆమెను గొడ్డలితో నరకడానికయినా విశాల వెనుదీయదన్న సంగతి మధుకు తెలియదా?

ఆలోచనలతో తల ఎగలగొట్టుకుని, కిమ్మనకుండా టిఫిను ముగించుకుని ఆఫీసుకు వెళ్లిపోయాడు మధు, సినిమా ప్రోగ్రాం, పువ్వులు, స్వీట్సు అన్నీ ప్లాను వేసుకుంటూ!

ఇంకో అరగంట పోయాక పచ్చింటి గుల్‌రుఖ్ శ్రీనూను ఎత్తుకుని, "అమ్మా, అయ్యగారున్నారా?" అంటూ.

అపర కాళిలాగా నిప్పులు కురిసింది విశాల తలుపు తీస్తూనే. "ఎందుకే? పొద్దున్న నవ్విన నవ్వులూ, వేసిన బాణాలూ చాలవూ? అమ్మా, అమ్మా అని పిలుస్తూ నాకే ఎసరుపెట్టాలని చూశావు గదే! హవ్వా! ఎంత కన్నా తగుదువు! నా పిల్లాణ్ణి ఇకమీదట అంటుకున్నావంటే చేతులు నరికేస్తా! ఇప్పుడర్థమయింది నాకు నీ సంగతి! నీ తల్లి నిన్ను తిట్టిపోసిందంటే ఏమీ



తాజ్ మహల్ లో లిపి
ఫోటో—టి. వి. సత్యనారాయణశాస్త్రి
(హైదరాబాదు)

తప్పులేదు. ఇంకా నరికి పోగులెట్టనీ. పో ముందిక్కడనించి. మళ్లీ ఈగడపతొక్కావో కాళ్లు విరగగొడతాను." శ్రీనూను బరబరా లోపలికి లాక్కుని, గుల్‌రుఖ్ ముఖంమీదే ధడాలున తలుపు వేసేసింది విశాల.

గుల్‌రుఖ్ కళ్లలో ఎప్పటిలాగానే నీళ్లు తిరిగాయి. నిశ్శబ్దంగా తల వంచుకుని వెళ్లిపోయిందామె.

ఆ సాయంత్రానికే, జవాను లిద్దరూ నాలుగు తడికలు తెచ్చి మనుషులు కనపడటానికి వీల్లేకుండా, ఎత్తుగా పాత తడికలమీద కడుతూ ఉండటం చూసిన మధు, "అమ్మయ్య" అని నిట్టూర్చాడు.

"ఇదుగో, వింటున్నారా, ఏ సిక్సరు కన్నారూ? జీపు ఇంకా రాలేదేం? ఈ శ్రీనుగాణ్ణి కాస్త పిలుద్దురూ. పంపుకుతింటున్నాడు నన్ను" అంటూ లోపలినుండి కేకవేసింది విశాల, జరీఅంచు తెల్లచీర సింగారించుకుంటూ. ★